# బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం-2009

స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు గడచినా ఇప్పటికీ దేశంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేకపోవడం కలవరపరుస్తుంది. పద్నాలుగేళ్లలోపు పిల్లలందరికి నిర్బంధ,ఉచిత విద్యను అందించాలన్న రాజ్యాంగ నిర్మాతల ఆశయం అరవైనాలుగేళ్ల తరువాత ప్రజల చట్ట బద్ధ హక్కుగా అమల్లోకి వచ్చింది.

"నిరక్షరాస్యత దేశానికి అతి పెద్ద కళంకం"-అందుకే 6నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ ఉచిత,నిర్బంధ విద్యను అందించడానికి పార్లమెంటు చేసిన విద్యాహక్కుచట్టం-2009,ఆగష్టు 26న రాష్ట్రపతి ఆమోదం పొంది, ఏప్రిల్ ఒకటి 2010 నుండి భారతదేశమంతా అమలులోకి వచ్చింది.దీనినే Right to Education Act-2009 అని అంటారు.

రాజ్యాంగ ఆదేశిక సూత్రాల్లో విద్యాహక్కుని చేర్చారు. విద్య ప్రాథమిక హక్కు కాబట్టి 14 ఏళ్లలోపు బాల బాలికలందరికీ చదువు చెప్పించాల్సి బాధ్యత ప్రభుత్వం మరియు తల్లిదండ్రులపైన వుంది. ఈ చట్టం ప్రకారం పరిసర ప్రభుత్వ,ఎయిడెడ్ మరియు ప్రభుత్వ సహాయం పొందే పాఠశాలలన్నీ ఉచితంగా చదువు చెప్పాలి.

విద్యాహక్కుచట్టం-2009 ప్రకారం ఏ విద్యార్థినీ పాఠశాలలో చేర్చుకొనుటకు ఆటంక పరచకూడదు. విద్యార్థికి మానసికంగా, శారీరకంగా ఎటువంటి ఇబ్బంది కలగకుండా బోధనా కార్యక్రమం జరపాలి. ఈ విద్యాహక్కుచట్టం నిర్వహణకు ప్రతియొక్కరు సహకరించాలి.